# తారుమారు

## శ్రీ ధరణికోట శ్రీనివాసులు

> పెళ్లిచూపులంటే వంకాయల బేరమనుకున్నాడు పెళ్లికొడుకు కాని పెళ్లికూతురు వ్యక్తిత్వమున్నదైతే: ఏం జరుగుతుంది?

### పాత్రలు

1. మోహన్‌రావు (పెళ్లికూతురు తండ్రి)
2. రామం (మోహన్‌రావు బావమరిది)
3. అవధాని (పురోహితుడు)
4. మురళి (పెళ్లికొడుకు)
5. పేరంటం (మోహన్‌రావు యింటి నౌకరు)
6. దేవకీదేవి (పెళ్లికూతురు)

### మొదటి రంగం

[ప్రదేశము మోహన్‌రావు గారి యింటి వసారా ఉదయం పదిగంటల సమయం వసారాలో రెండు కుర్చీలు ఒబల్ల ఒ కుర్చీలో మోహన్‌రావు కూర్చొని ఆంధ్ర పత్రిక చదువుతున్నాడు]

మోహన్‌రావు (చదువు చాలించి) పేరంటం! ఓరి పేరంటం, ఆరే పేరంటం (గట్టిగా పిలుస్తాడు)

పేరంటం: (ప్రవేశించి) చిత్తం. చిత్తం వస్తున్నానండి!

మో: ఎక్కడ చచ్చావురా యింత సేపూ..

పేరంటం: యిక్కడే చచ్చానండీ!

మో: భా - భా - శభాష్! యిదేం గోరు పెళ్లికొడుకా అంటే రాగి పళ్లు చూపించాడట ... శుభంగా పెళ్లిఅయ్యే యింట్లో చచ్చానంటా వేమిట్రా నీకు పోయేకాలం కాకపోతే!

పేర: ఎక్కడ చచ్చావురా అని మీరే అన్నారండి మొదట

మో: చాల్లే వూరుకో వెధవ ఓసుగా! చచ్చేవాడివి యెలాగు చస్తున్నావా యెక్కడో యింటి అవతల చావ్వాలిగాక యింట్లోనే చచ్చానని చెప్పాలి?

[రామం ప్రవేశిస్తాడు]

రామం: ఏమిటి బావా హడావిడి! ఈ రోజు మళ్లీ చావులతోనే మొదలెట్టావు యేమిటి కథ?

మో: భా భా యేమిటో అశుభపు కూతలు రామం! పెళ్లిఅనుకున్నది మొదలు చావులు చావులు యెప్పుడు చావులె! యెలాగు చచ్చేటట్టుందో యేమో ఈ పెళ్లి కార్యం

రామం: అదేం బావా అలాగ మాట్లాడావు నీవే అశుభాలు పలుక్కుంటూ యితరుల నంటావేం?

మో: ఏకో పెద్దుండాకో డుడుకు, రామం! ఒమాట నోటనుండి జారిందనుకో దాన్ని పట్టుకొని యింటిల్లపాది పాక కలిపించేనా? చివరకు (పేరంటంవైపు చూపిస్తూ) ఈ నవగూడా దాన్ని కట్టించాలి? ఛీ - వెధవా - పోవేం

[పేరంటం లోపలికి పరుగెత్తుతాడు]

మో: సరే యిక దీనికేంగాని రామం, బజారుసామానులన్నీ పట్టుకొచ్చావా!

రామం: ఆఁ అన్నీ వచ్చినట్లే! చిన్న పేకలు మాత్రం రెండేరెండు కొరికాయి యింకో అరపెజక్ తెప్పించమని గుర్నాథం నాగయ్యతో చెప్పాను ఈసాయంత్రానికి తప్పకుండా తెప్పించి పంపుతానన్నాడు

మో: ఈ పెళ్లి గందరగోళంలో చీరాకి వచ్చే దినాలోయి! డబ్బు దండగ పనులు కాకపోతే!

రామం: అదో మళ్లీ గొడవ.


మో: చాల్లే - ఇంకేం నీ వంకు కంటవు ఆ మాట! పెళ్లికొడుకు సూటు దర్జీవాడు యింకా పట్టుకరాలేదు కూలిమాత్రం ... భయిరూపాయలు కావా లంటాడు వాడి తలకాయ కూలిబట్టకరీదుకు మించిపోతూవుందే అబ్బబ్బ యిదేం విపరీతమైన కాలమో కాని ఈ అవకతవక ఖర్చులు మేమెరుగం బాబూ!

రామం: అట్లాకాదు బావా! అసలు మనం కుట్టించిన సూటు ఆ అబ్బాయికి నచ్చుతుందో లేదో? బొంబై(Bombay)లో చదువుకున్నవాడు ఈ వెనకబాటులో కుట్టిన బట్టలను యేం మెచ్చుతాడో చూడాలి?

మో: యిదో కొత్తపాఠం చెప్పకు నాయనా ఆ పిల్లాడికి నీకు పుణ్యం వుంటుంది

రామం: యిదిగో బావా! ఓమాట చెబుతున్నా - ఖర్చుపెట్టాల్సిన సమయంవస్తే పెట్టాల్సిందే! డబ్బు - డబ్బు - ఖర్చు - ఖర్చు అని అఘోరిస్తున్నావే వెధవ డబ్బు నీవేంచేస్తావ్ ఖర్చుపెడుతున్నది ఈ ప్రపంచంలో బావా! మళ్లీ చెబుతున్నా! ఈ పెళ్లి అయ్యేవరకుమాత్రం డబ్బుగురించి కాని ఖర్చుగురించి కాని యేమాత్రంగాని ... నా మనం వ్యాపేజీ ... నుంచి తప్పకుండా తప్పకుండాం

మో: ఓరామం! యిష్టం యేమైనా చేసుకో నేను మాట్లాడానంటే నిన్ను దంపుకతిన్నట్లే! నీ అక్కగారి సంసారం - దిక్కుమాలినా పాడేచేసుకో - నాలుగు


స్టీల్ మాష్టరు
(మడత కుర్చీలు)

రు 16/-
ఆథరైజ్డు డీలర్సు
మాధవ అండ్ కో
పార్కు రోడ్డు, బెజవాడ

రోజుల్లో చచ్చేవాడికి నా కెందుకొచ్చిన కంఠశోష చెప్పు?

రామం : అదో మళ్ళీ చావె!...

మో : చాల్లే - మళ్ళీ నీ వెందుకంటావు ఆ మాట... సరే ఆ తెచ్చినవస్తువులేవో చెప్పు వింటాను.

రామం · (జేబులోనుండి, కాయితాలు తీసి చదువుతాడు) మూడు డజన్ల వాషింగు సబ్బులు... రెండు డజన్ల టాయిలెట్టు సబ్బులు, 15 టిన్నుల సాలికెట్టులు, మూడు గ్రోసుల కత్తెరమార్కు సిగరెట్టు పెట్టెలు, రెండుగ్రోసుల నిప్పుపెట్టెలు 10 కాఫీ డబ్బాలు అందులో అయిదు బ్రూకు బాండులు, అయిదు పాల్సన్సుటిన్నులు, కోకో డబ్బాలు నాలుగు, ఓవల్టీనులు యెనిమిది, మూడు స్నో సీసాలు.

మో : యేమిటీ వెధవసామానులన్నీ రామం! ఈ చుట్టపీకలకే యిన్ని రూపాయలయితే యెలాగు చావాలి?

రామం · అదో మళ్ళీ చావు.

మో. చాలే మళ్ళీ అని చావకు ఆ మాట ఊ-కానీ-యింకా యేం సామాను తెచ్చావు?

రామం : అయిదు డబ్బాల పొగాకు చుట్టలు

మో. వాడి పాడెకట్టలు. వెధవముట్టలు. వచ్చే వెధవలంతా చుట్టలు తాగే చచ్చే అట్టుంది.

రామం · అదో మళ్ళీ చావు

మో. చాల్లే మళ్ళీ అని చావకూ, ఊ.. యింకా నేమిటి ఆ వెధవపద్దులు చదువు.

[పేరంటం వస్తాడు]

పేరంటం. బాబుగారూ! బ్యాండో ళ్ళొచ్చారండీ!

మో : బయటనే చావమను

రామం. మళ్ళీ చావె!

మో : చాలు వూరుకో - మళ్ళీ అని చావకు!

[అవధాని వస్తాడు]

అవ : మహదైశ్వర్యాభివృద్ధిరస్తు, రాజద్వారే రాజముఖే సర్వదా దిగ్విజయమస్తు.

మో : రండి అవధాన్లగారూ రండి కూర్చోండి. విన్నారా యిప్పటి పెళ్ళి వేషం. చుట్టముక్కలకు, కాఫీ డబ్బాలకే కొంప దుల్లుఅవుతుంది. ఆడపిల్ల పెళ్ళిళ్ళంటె అశ్వమేధయాగాలు చెయ్యడం చాలా సులభం అనిపించిందండీ నాకు! యేదో యింత పప్పన్నం పెడితే వచ్చిన జనం తింటారు పోతారు.

అవ · (పెద్దగా నవ్వుతాడు) అందుకే 'పెళ్ళి చేసి చూడ'మన్నారు పెద్దలు. అయితే మోహన్‌రావుగారూ! మీబోటి ఆగర్భ శ్రీమంతులే యిలాగంటె యెలాగా అని ఏదో కాలాన్ని పాత్రాన్ని అవస్యం మనం అనుసరించాల్సిందే, లేకుంటే అపహాస్యం

మో. అంతే. అంతే అతురాల అంతే.

[పేరంటం వస్తాడు]

పేరంటం · బాబుగారూ! పెళ్ళికొడుకొచ్చారండి. మీతో మాట్లాడాల్సిన పనుందట.

మో : ఆ.. పెళ్ళికొడుకేమిటి. రావడమేమిటిరా.. అందులో పెళ్ళికాకమునుపే రావడమేమిటి. యేమిటో చిత్రంగా వుంది నాకేమి తోచకుండావుంది అవధాన్లగారూ! అరె పేరంటం. నిజంగా పెళ్ళికొడుకేనా లేక యింకెవరినయినా చూచి అంటున్నావా.. తెలివితక్కువ వెధవా.

పేరం : లేదు బాబుగారూ...నిజంగానే. పెళ్ళికొడుకేనట.

అవ పెళ్ళికొడుకే కావచ్చులెండి వాడు అబద్ధం యెందుకు చెపుతాడు. అయినా మోహన్‌రావుగారూ! పెళ్ళికాందే అల్లుడు యింట్లోకి రాగూడదుకదండీ!

మో. అవధాన్లగారూ! నాకు యిక చావే వచ్చిందండీ.


రామం : అదో మళ్ళీ నాయింగారూ..!

అవ : ఆఁ. దానికేం లెండి యిప్పటి తరహా యింతే.. మనం వద్దంటె మాత్రం వూరుకుంటారా యిప్పటి పిల్లలు మోహన్‌రావుగారూ! వాడుకాలం కాకపోతే మరేమిటి?

మో యేమిటి కర్తవ్యం అవధాన్లగారూ! యింట్లోకి వివాహానికి పూర్వం రాకూడదంటే ఆయన గారికేం కోపమొస్తుందో? నేను యెలాగు చచ్చేదండి అవధాన్లగారూ!

రామం · మళ్ళీ చావు.. చావు.. చావు.

మో : చాల్లే రామం. మళ్ళీ అని చావకురా నాయనా! యిది వరికి పోసాలకు సమయం కాదు. నా నెత్తిన పిడుగు పడింది.. బుద్ధి గూడా పని చెయ్యడం లేదు...అవధాన్లగారూ!.. రామం, నాకు మంచి ఆలోచన చెప్పండి.





చేతిపనుల వర్తకరహస్య బోధిని

50 రూపాయలనుంచి 500 రూపాయల వరకు నెలకు సంపాదించవచ్చును ఇందు సబ్బు దినుసులు, సెంట్లు, అత్తరు, హేరాయిల్సు, పిప్పరమెంటు, వార్నిష్, వర్ణములు, పన్నీరు, షర్బత్తు ఊదువత్తులు కర్పూరం, సిరా దినుసులు, గిల్టుయిచ్చే విధము, ఫోటో ఎత్తువిధము, జాజివంటా మందులు, సులభముగా తయారుచేయు పద్ధతులతో 100 పేజీలు గల పెద్దపుస్తకము వెల రు 1-8-0, పోస్టు ఖర్చు 6 అణాలు. మహారాజ పుస్తకశాల, 12, అరుణాచలమొదలి వీధి, మద్రాస్

రాముం: ఆలోచనకల్లా యేముందండీ! అల్లుడు వచ్చి యింటిముందు నిలుచున్నాడాయెను. యిప్పుడు మనం కూర్చున్న వసారాలోకి వస్తే మాత్రం తప్పేముందంటావు బావా! యేం అవధాన్లగారూ!

అవ: (నిట్టూర్పు విడచి) యింతమాత్రం పనికిరాదులెండి. మన సాంప్రదాయాలు చూసుకుందామా లేక పెళ్లి మాటలు చూసుకుందామా మోహనరావుగారూ! బాగా జ్ఞాపకం వుంచుకోండి. యిది కలియుగం! సాంప్రదాయాలకు విరుద్ధంగా మనం యేదిచేసినా కాకుల్లాగ లోకులు పొడుచుకవస్తారు. కాస్త ఆలోచించి మరీ పనిలోకి దిగండి

మో: అయితే అవధాన్లగారూ! నేనే వెళ్లి బయటద్వారంవద్ద మాట్లాడ్తాను. లోపలికి రావడం బాగుండదని నచ్చచెప్తాను. అయినా యిప్పుడు ఆయనకున్న పనేముంది ఈ యింట్లో.. యేమో... యేటూ తోచడంలేదు. అయితే అవధాన్లగారూ.. మీ రిద్దరూ యిచటనే వుండండి ఆయనతో మాట్లాడి యిప్పుడే వస్తాను. (వెళ్లిపోతాడు)

రాముం: కాని బావా జాగ్రత్త.. మాటలధోరణిలో మళ్ళీ చావులు బతుకులు అని ఆయన్ని నొప్పించేవేవు?

మో: చాల్లేవోయి. మళ్ళీ ఆ వెధవ కూతలూ నీవూనూ.

(వెళ్తాడు)

(తెర)

## రెండవ రంగం

[ప్రదేశం. యింటిముందు, వేపచెట్టు నీడలో మురళి పచారుచేస్తుంటాడు. నోట్లోనుంచి గుప్పుగుప్పున సిగరెట్టుపొగ వదుల్తుంటాడు]

మోహన్: (ద్వారంనుండి బయటికి వస్తాడు)

మురళి నమస్కారమండీ (సిగరెట్టు పక్క విసిరి మర్యాదగా నిలబడి వుంటాడు)

మో: యేం నాయనా. యేదో పనిమీద వచ్చావే. అయ్యో నిలబడే వున్నావే నా తెలివి తెల్లవారినట్టే వుంది. (అటు యిటు చూచి) అరే పేరంటం. ఓరి పేరంటం. యెక్కడున్నావురా తెలివి తక్కువ వెధవా. రెండు కుర్చీలు పట్టుకరా

ముర: అక్కర్లేదులెండి ...యింట్లోకే పదండి మీతో కొన్ని విషయాలు మాట్లాడాల్సి వుంది.

మో: యింట్లోకా నాయనా...ఆ.. అయినా యింట్లో కెందుకులెండి కాదు. మీరు యేమీ అనుకోకండి...యిదో... రేపు రాత్రికి ముహూర్తం అనుకున్నాం కదా! అంతకు పూర్వం యింట్లోకి రావడం బావుండదని నాయనా - అంతే గాని వేరేమిలేదు. నలుగురూ నాలుగు విధాల అంటారు నలుగురు నరకెందుకూ! మీ నాయనగారు వూరుకుంటారా చెప్పండి. ఏదో మీది కుర్రతనం కాబట్టి కష్టసుఖాలు తెలియవు మీకు.

ముర: ఈసాంప్రదాయాలకేంలెండి. నేను వచ్చింది అసలు మీ అమ్మాయిని చూడడానికి! నాకు తెలియకుండానే ముహూర్తం నిశ్చయం చేసుకున్నారు. తర్వాత నన్ను నాన్నారు బొంబాయినుండి పిలిపించారు నేను అమ్మాయిని చూడలేదు. అసలు ఆవిడను చూడందే పెళ్ళి యెలాగు చేసుకునేది చెప్పండి!

మో: మీ వాళ్లందరూ అమ్మాయిని చూశారుగా నాయనా! పిల్లకేం బంగారు తునక, యేమీ వంక లేదు.

ముర: అయినా నేను అమ్మాయిని చూడందే పెళ్లిచేసుకోనండీ! పెళ్లి నాది ఇంకెవరిది గాదు

మో: అంత పట్టు పట్టితే యెలాగు నాయనా! పెద్దవాణ్ణి నామాట విను మీ నాయన ఒకటి నేనూ ఒకటేనా! రేపు పాటికి అంతా అయిపోతుంది ఒక్క రోజుకోరకు యెందుకీ పాడుప్రపంచంతో అనిపించుకోవడం?


ముర. ఈ వెధవ ప్రపంచం, నాకు ఈప్రపంచంతో పనిలేదండి, నేను అమ్మాయిని చూడందే పెళ్లిచేసుకోను, యేదియేటయినా సరే తర్వాత మీ యిష్టం.

మో: తొందరపడకు నాయనా! కాస్త ఆలోచించు.

ముర: నేను యెక్కువగా మాట్లాడలేనండి. అమ్మాయిని చూపించడం యిష్టం లేకపోతే మీరు యింకో సంబంధం చూసుకోవచ్చు (వెళ్ళిపోతాడు)

రామం: (త్వరగా యింట్లోనుంచి వస్తాడు) ఆగండి - ఆగండి - అంత తొందరపడ్తారేం - యేదో బావగారు పూర్వకాలం మనిషి యేదో అన్నాడనుకోండి, దానికేంగాని రండి వెళ్దాము, అమ్మాయిని చూసుకుందురుగాని (మురళి చెయ్యిపట్టుకొని లోపలికెళ్తారు)

మో: చేసే దేముంది...కడుపుకోస



యెన్నో నాటకాలు ధరించుకోవాలి యిదంతా నా చావుకొచ్చింది యేదోవిధంగా పెళ్లి యెత్తిపోకుండా చూసుకుంటూ (లోపలికి వెళ్లుతాడు)

[ తెర ]

(మూడవ రంగం)

[ప్రదేశం - యింటివసారా-మోహన్ రావు - రామం, అవధాని మురళి కుర్చీలల్లో కూర్చుని వుంటారు]

అవ. అమ్మాయిని చూడక తప్పదంటారా?

ముర: అవునండి చూడాలనే వచ్చాను.

మో: యివ్వాళ్లి తిథివార నక్షత్రాలు యెలాగున్నాయి? యేం అవధాన్లగారూ!

అవ: తిథివార నక్షత్రాలకేంలెండి (పంచాంగం విప్పతాడు) బాగానే వున్నాయే!

ముర: పోనిత్తురూ - యింకా బూజు పట్టిన భావాలూ మీరూ పూర్వం మాత్రం కన్యలను చూడందే పెళ్లిచేసుకున్నారటండీ! స్వయం వరాలంటే వినలేదూ?

అవ: సరె. మోహన్ రావుగారూ? కానివ్వండి యేం చేస్తాము! శుభస్య శీఘ్రం.

మో: రామం! పో - అమ్మాయిని తీసుకరా!

[రామం లోపలికి వెళ్లి అమ్మాయితో మళ్ళీ వస్తాడు]

మో. అమ్మాయి! రా - అమ్మ రా... వరాయివాళ్లే వరూ, రా! కూర్చో అమ్మ రా...!

దేవ (ఓ కుర్చీలో కూర్చుంటుంది)

మురళి: (అమ్మాయిని పరిశీలించి రెండు నిముషాలు చూసి) అమ్మాయి పేరు?

రామం: దేవకీదేవి!

ముర: అబ్బో...రాచబిడ్డపేరు ..వెరీ గుడ్.. చాలా బావుంది.(అమ్మాయిని బాగా చూస్తాడు) అమ్మాయ్ యింగ్లీషు చదువుకున్నావా?

దేవ: (అవునన్నట్టుగా సిగ్గు అభినయిస్తూ తలవూపుతుంది)

రామం: ఓ ఆంగ్లో ఇండియన్ లేడీవద్ద చదివించాంలెండి.

ముర: యేదీ. న్యూస్ పేపరులో యెక్కడయినా చదివి వినిపించు (చేతిలో వున్న ఇంగ్లీషు న్యూస్ పేపరు అమ్మాయి చేతికిస్తాడు)

(దేవకీదేవి ఇంగ్లీషు పేపరులో ఒక పేరా చదువుతుంది.)

ముర: ఎక్సెలెంటు - నైస్...వెరీ నైస్ ప్రొనన్సియేషన్. మంచి ఉచ్చారణ, ఆంగ్లో ఇండియన్ లేడి వద్దగదూ చదివించారూ? అదీ రహస్యం - యే యితరులతో చెపితే అంత చక్కని ఉచ్చారణ రాకపొయ్యేది......సరి...అమ్మాయికి సంగీతం వచ్చా!

రామం: అవును యేదో కొద్ది వచ్చులెండి. ఈ వూళ్ళో వున్న ఆధునిక ఆంధ్ర గాంధర్వ సరససంగీత విద్యాలయంలో సంగీతం చెప్పించాము.

ముర: ఓ పాట పాడమ్మాయ్!

మో: ఆ ఆ.. అదేమిటండీ అమ్మాయి యెట్లా పాడుతుందండీ!

ముర: అమ్మాయి సిగ్గుపడుతుందంటారా.. విద్యను ప్రదర్శించటానికి సిగ్గెందుకమ్మాయ్...పాడు.

రామం: పాడమ్మాయి పాడు. —సిగ్గెందుకూ?

దేవి: (సిగ్గు అభినయిస్తూ పాడుతుంది)

పాట: శ్రీరామా సీతారామా—కాపాడరావా, కాపాడరావా! రామహరే—శ్రీరామహరే రఘురామహరే

ముర. ఓహో. ఎక్సెలెంటు. మార్వెలెసు.. భేష్ నాకు అమ్మాయి నచ్చిందండీ ... యింక వస్తానండి (వెళ్లుతుంటాడు)

(మోహన్ రావు, మురళిని సాగనంపటానికి వెంట నడుస్తాడు )

దేవ: (కుర్చీలోంచిలేచి) నాన్నగారూ ఆగండి...వారుమాత్రం నాకు నచ్చలేదు. వివాహానికి పూర్వం కన్యలను పరీక్షించే అధికారం మొగాళ్ళకుంటే, మొగాళ్ళను పరీక్షించే అధికారం ఆడపిల్లలకు అక్కర్లా? వారిని పెళ్లిచేసుకోవడం నాకు యెంతమాత్రం యిష్టంలేదు.

మో: ఆఁ ఆఁ. వూరుకో అమ్మాయ్. నీకెందుకమ్మ గోలంతా! నీవు అలాగ అనకూడదమ్మ తప్పు తప్పు.

మురళి: (అమ్మాయినిచూచి) ఆ.. అదేమిటమ్మ. నన్ను పరీక్షచేయందే ఫేలు చేశావే!

దేవ: (తండ్రితో) వారిని పరీక్షించడం నాకు అనవసరం. వారికీ నాకూ ఆకాశానికి భూమికి వున్న తేడా వుంది. నేను పదహారణాల భారతస్త్రీని. వారు పదహారణాల విదేశీయ సంస్కృతిగలవారు నేను వివాహాన్ని ఆత్మబాంధవ్యంగా యెంచుకుంటాను. వారు శరీరబాంధవ్యంగా యెంచుకుంటారు. వారిదృష్టికి నా సౌందర్యం, శ్రావ్యమైన నా గొంతు నచ్చినవి. రేపు యే వ్యాధిపీడితనోఅయి ఈ సౌందర్యం కోలుపోయినా, శ్రావ్యమైన ఈ గొంతు చెడ్డా వారి కళ్లు నన్ను చూడనొల్లవు వారికి బోలెడు విజ్ఞానం వుండొచ్చుకాని మానవత్వం వున్నట్టు కనబడదు. సంత విక్రయ పశువును చూచినట్టుగా నన్ను పరిశీలించి చూస్తున్నారు వీరు, సౌందర్యం ఒంపులూ, రూపురేఖలూ ఆరాధించేవారనే విషయం మీరు మరవకండి నాన్నారూ! వివాహాన్ని ఆత్మబాంధవ్యంగా యెంచుకునే యువకుడే నాకు కావాలి, సౌందర్యారాధకురాలు ఆయనకు దొరుకుతుంది. నాన్నారూ! వారితో చెప్పేసెయ్యండి. నాకు వారు నచ్చలేదు. వారిని నేను వివాహం చేసుకోను. యిది నాదృఢనిశ్చయం.


మో: ఆఁ దేవకీ, నాముద్దుబిడ్డా! నీ యిష్టమే నా యిష్టం నీయిష్టంలేనితర్వాత అంతా ఒట్టిదే! (మురళివైపు చూస్తూ) వింటున్నావుగదా నాయనా. అమ్మాయికి నీవు నచ్చలేదట.. నాకు చాలా విచారంగా వుంది ... యింకెక్కడయినా నీకు నచ్చిన సంబంధం చూసుకో

మురళి: (కోపంగా మోహనరావువైపు, దేవకివైపు చూస్తూ) బ్రూట్సు...స్కౌండ్రల్సు ... (అంటూ చరచరా వెళ్ళిపోతాడు)

రామం: యేమిటి యిదంతా అమ్మాయ్. యిక ఈ పెళ్లి యెత్తిపోవలసిందేనా? ప్రపంచం యేమంటుంది!

మో: పాడు ప్రపంచం యేమన్నా సరే రామం. నీవుమాత్రం అమ్మాయిని యేమన్నా ఒప్పుకోను. ఆత్మగౌరవంగల

(12-వ పేజీ చూడండి)



# పండంటి సంసారం పైన పడితే

"అమ్మాయీ!— వనజా!... ఏం చేస్తున్నావమ్మా?"

"చదువుకుంటున్నా.. ఎందుకమ్మా?"

"ఒక్కమాటు ఇలారద్దు తల్లి.. కొంచెం బియ్యం వడేసేబుట్ట యివతల పెట్టుదూ... దానిమీద ఏదో బట్టవుంది... నేనే తీసుకుందును"

"తమ్ముణ్ణి యివ్వమనవే. మళ్లా లేచి రావాలి..ఓరేయ్! చిట్టీ..చిట్టీ... చిట్టీ..."

"వాడు లేడమ్మా.. ఉత్త తెమ్మని జూ!!...'అమ్మాయీ!' అనేటప్పటికల్లా అయ్యగారు పోజరు...(నవ్వు)...ఆమేదరి బుట్టయిలా పెట్టండి...ఈ కాస్త పని అమ్మాయ్ చేయకూడదుగామోను..."

"అమ్మాయిని కాసేపు కూచుని చదువుకోనిచ్చేటట్లు లేవు...నువ్వు-"

"అయ్యొ రామా!!... నేను దాన్ని కనే చెప్పటల్లేదు బాబు.. అప్పుడు లా.. అడదన్నాక పనిపాటు చేసుకోకుండా వుంటారేమో... నాకు తెలియదు..."

"కాదని ఎవరంటారే...నువ్వు మాత్రం ఇప్పుడిప్పుడు చేస్తున్నావ్... అమ్మాయి

"ఎలాగో అత్తయ్యా!...మీ అబ్బాయితో చెప్పారా?...ఈ మాట..

"అదేమిటే?.. మా గోపాలంతో సంప్రదించేకదుటే మా తమ్ముడిక్క ఉత్తరం వ్రాయిస్తిని"

"నాకేమో దుడుకుగా వుందత్తయ్యా త్వరగా తిరిగిరండి ఈ సంసారం మోయలేకపోతే ఎలాగో?.. "

"అదేమిటే పిచ్చి పిల్లా... అలాగే అంటారే నీకే తెలుస్తుంది అంతా... 'పండంటి సంసారం పైన పడితే' "

* * *

## శ్రీ గోవిందరాజు రామకృష్ణారావు

వత్తెంకోట్టుకు వంపా. ఒక్కమాటు లేచిరా...ఎవరు కాగిపోయింది. తల్లి విగా...(కొంచెం విసుగు) రామరి.. "

తండ్రి ప్రవేశించి "ఏమిటే...ఊరికే రైలింజను మాదిరి కూడావుడి సాగించావు. ఏం కావాలి?. "

"ఏమి అక్కర్లేదండి అయ్యొగారా

(11-వ పేజీ తరువాయి)

ఓ భారతస్త్రీ చేయవలసినవని చేసింది అమ్మాయి. యిలాంటి కన్యలను శ్లాఘించక పోవడం యెంతైనా మనకు సిగ్గు. యిక వివాహాంగురించా నాకెంతమాత్రం విచారం లేదు. నా ముద్దుబిడ్డకు యెవరైనా దొరుకుతారు (అమ్మాయిని దగ్గరకు తీసుకొని ముద్దుపెట్టుకుంటాడు) రామం! అమ్మాయిని యింట్లోకి తీసుకెళ్లు

రామం: (అమ్మాయితో వెళ్తాడు) *My God.* కథ అడ్డంగా తిరిగింది.

సో: అవధాన్లగారూ చూశారా! అంతా తారుమారు. కాలవిపరియాసం! మన చేతిలో యేముంది. యేది యెటయినా మళ్ళీ ఓ సంబంధం చూడలేక నాకు చావొచ్చింది.

అవధాని: తథాస్తు—శీఘ్రంగా రావలసిందే.

సో: అ...అ...అలా అంటారేమిటండీ.

అవధాని: అట్టే — కల్యాణం అనుకున్నాను. (తెర) ★

కూడా నీకన్నా మహాయిదిగానే చేస్తుంది. పండంటి సంసారం పైనపడితే .."

* * *

"వనజా!.. కూర తరగటం అయ్యిందా?..."

"అయిపోవచ్చిందత్తయ్యా"

"త్వరగానే.. రైలుదిగి వాళ్ళు వచ్చే టయిమయ్యింది.. ఇంత ఆలస్యమైతే ఎలా చెప్పు...ప్రక్కన పుస్తకం చదువుతూ కూర తరిగితే అవుతుందా వనజా?"

"లేదత్తయ్యా...ఆంధ్ర వారపత్రిక మీ అబ్బాయ్ ఎక్కడో తెచ్చారు మళ్లా యిచ్చేస్తారట...ఒకమారు చూస్తున్నా... కూర అయిపోయిందిలెండి తరగటం"

"దానికేంగాని. పుత్రతనం చదువుకో వచ్చు.. కథలు కారుణ్యాలు పెట్టుకుంటే పని ఎలా అవుతుంది త్వరగా?. అయితే నేను కాశీ పోతే ఎలా?"

"అదే.. నాకు బెంగగా వుంది అత్తయ్యా.. త్వరగా రారూ?"

"ఏమో!.. యాత్ర ఏళ్లు దాటాయి ఈ సంసారంలోనే కూరుకుపోతుంటే భక్తి ముక్తి ఎలా?. మా తమ్ముడు శివకామయ్యతోపాటు యిద్దరు తల చెడ్డవాళ్లు వస్తున్నారు.. నాల్గయిదు నెలలు యాత్రలు చేసి కొంతకాలం కాశీలో రెండేళ్లుండాలని అనుకున్నాం...మా తమ్ముడు తిరిగి వచ్చేస్తాడు వాళ్లింటికి తర్వాత విశ్వేశ్వరుడి దయ ఎలావుందో?"

"వనజా! వంటయ్యిందా.. మున్నిబిండా? అది, నువ్వు విసురుతున్నావేం?.. పనిదాన్ని విసరమనకపోయావా?. ."

"ఆ.. ఎందుకండి బ్రహ్మాండమా ఇది. దీనికోసం దాన్ని.. అది తిరగలిమీద చెయ్యి వేస్తేనే బేడా యియ్యమంటుంది మీరు తుండుకట్టుకురండి నీళ్లు తోడుతాను."

"తొందరలేదులే ఇవ్వాళ ఆఫీసుకి శెలవేగా. చూడు బుజ్జి ఏడుస్తున్నట్టున్నాడు వాడికి పాలిచ్చి పడుకో పెట్టిరా తర్వాత భోంచేద్దాం "

"అలాగే మీరు తలకి నూనె రాసుకుని వుదండి. వస్తున్నా."

(భోజనం చేస్తూ)

"వనజా!.. ఈ అప్పడాలు నీవు వత్తినవేనా!!. మా అమ్మ వచ్చాక చూస్తే ఆశ్చర్యపోతుంది."

"ఏం అంత బాగున్నాయా?"

"ఆ ఇవన్నీ చేయటం ఎక్కడ నేర్చుకున్నావ్ వనజా? "

" నేర్చుకోవాలండీ?. అవే వస్తాయ్.. మా నాన్న చెప్పినట్టు.. కాదు-కాదు-మా అమ్మ చెప్పినట్టు .."

(ఇద్దరూ ఒకేసారి) "పండంటి సంసారం పైన పడితే!" ★